క్లుప్తంగా

పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రాధాన్యం


మాట్లాడుతున్న పశుసంవర్ధక శాఖ జేడీ కిశోర్

ఎల్.ఎన్.పేట: పాడి పరిశ్రమను మరింత అభివృద్ధి చేసే దిశగా పాడి రైతులను ప్రోత్సహించటం జరుగుతుందని జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ ఎం.కిశోర్ అన్నారు. మండలంలోని కరకవలస, గొట్టిపల్లి గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలను గురువారం సందర్శించారు. పాడి పరిశ్రమను మరింత విస్తరించేలా చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. పాడి ఆవులు కొనుగోలు చేసిన రైతులకు రాయితీపై దాణా అందజేస్తున్నామన్నారు. పశువులకు, పాడి రైతుకు బీమా వర్తింపజేస్తున్నామన్నారు. ప్రతీ సీజన్‌లోనూ పశువులకు ఉచితంగా టీకాలు వేస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం వేయాల్సిన టీకాలు, వ్యాక్సినేషన్‌పై గ్రామ సచివాలయ పశువైద్య సహాయకులకు పలు సూచనలు చేశారు. డీడీ ఎం.జగన్నాథం, ఏడీ జి.నారాయణరావు, పశువైద్యురాలు జి.కవిత పాల్గొన్నారు.

నేడు పెన్షనర్ల సమావేశం

నరసన్నపేట: స్థానిక కోవెల వీధిలోని పెన్షనర్ల సంఘ భవనంలో శుక్రవారం పెన్షనర్ల సమావేశం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.ప్రభాకరరావు, బి.మోహన్‌రావు గురువారం తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సమావేశం ప్రారంభం అవుతుందన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు చెందిన పెన్షన్లకు సంబంధించిన సమస్యలు సబ్‌ట్రెజరీ అధికారి తెలుసుకుంటారన్నారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

హిరమండలం: స్థానిక సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఈఈ జి.శంకరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 11 కేవీ ఫీడర్ పరిధిలో చెట్టు కొమ్మలు తొలగింపు, కొత్త స్తంభాల ఏర్పాటు, జంగిల్ క్లీయర్, వైర్ల ఏర్పాటు తదితర పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్టు తెలిపారు. హిరమండలం, శుభలాయి, కొండరాగోలు, దుర్బలాపురం, గులుమూరు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. ఈ అంతరాయాన్ని ప్రజలు గమనించాలని కోరారు.

వైఎస్సార్ బీమా తక్షణసాయం అందజేత


లక్ష్మికి తక్షణసాయం అందజేస్తున్న సర్పంచ్, నాయకులు

నరసన్నపేట: స్థానిక ముద్దాడవీధికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు పల్లి అప్పన్న ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందారు. మృతిని భార్య లక్ష్మికి వైఎస్సార్ బీమా తక్షణ సహాయం రూ.10 వేలను సర్పంచ్ బూరల్లి శంకర్ గురువారం అందించారు. అప్పన్న కుటుంబానికి రూ.5 లక్షల బీమా మంజూరైందన్నారు. ఉప సర్పంచ్ ఎస్.కృష్ణబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాగోటి రాజారావు, తమడాన బాలకృష్ణ, నేతింటి సింహాచలం పాల్గొన్నారు.

పరామర్శ..


సాయిభీమ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

నరసన్నపేట: స్థానిక దేశవానిపేటకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త చింతు ధర్మారావు కుమారుడు సాయి భీమ్ ఇటీవల మృతిచెందాడు. ధర్మారావు కుటుంబాన్ని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ గురువారం సాయంత్రం పరామర్శించారు. ఎంపీపీ ఆరంగి మురళి, నరసన్నపేట సొసైటీ అధ్యక్షుడు పొన్నాన దాలినాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు రాజాపు అప్పన్న, రావాడ మోహన్‌రావు పాల్గొన్నారు.

నేడు బూర్జలో స్పీకర్ పర్యటన

సరుబుజ్జిలి: బూర్జ మండలంలో శుక్రవారం శాసనసభ స్పీకర్ పర్యటించనున్నట్లు ఆమదాలవలసలోని స్పీకర్ క్యాంప్ కార్యాలయం నుంచి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 7.30 గంటలకు అయ్యవారిపేటలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- స్పీకర్ తమ్మినేని సీతారాం
- అన్నంపేట పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం


బూర్జ మండలం తిమడాంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

సరుబుజ్జిలి: అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ప్రధాన అజెండాగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం స్పష్టం చేశారు. బూర్జ మండలం అన్నంపేట పంచాయతీ పరిధిలోని తిమడాం, జంగాలపాడు, మసానపుట్టి, జె.వి.ఆర్.పురం, అడ్డూరిపేట, బొడ్లపాడు గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాల ద్వారా ప్రజలకు జరిగిన లబ్ధికి సంబంధించిన బుక్‌లెట్లను ఆయా కుటుంబాలకు అందించారు. పథకాలు అందనివారి వివరాలు ఇస్తే వెంటనే వారికి మంజూరు చేస్తామని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వ పాలనకు, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనకు మధ్య తేడాలను ప్రజలకు వివరించారు. ప్రజలంతా మరలా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి బాసటగా నిలవాలని కోరారు. ప్రజల అందించిన వినతులు స్వీకరించారు. అధికారులతో మాట్లాడి పరిష్కారమార్గాలు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాహ్వానితుడు కర్నేని నాగేశ్వరరావు, టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురం రామారావు, మండల సచివాలయం కోఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు, వైస్ ఎంపీపీలు కృష్ణమూర్తినాయుడు, సూర్యారావు, పార్టీ నాయకులు శంకరరావు, సుధాకర్, శ్రీనివాసరావు, ఆదినారాయణ, కిరణ్‌కుమార్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి

ఎల్.ఎన్.పేట:

మండలంలోని లక్ష్మీనర్సుపేట గ్రామంలో సుమారు 570 ఏళ్ల నుంచి ఉన్న జగన్నాథస్వామి ఆలయానికి రథం ఏర్పాటు చేసేందుకు అవసరమయ్యే నిధులను మంజూరుచేయాలని ఒడియా బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, శివాజీ ఫౌండేషన్ అధ్యక్షుడు శివాజీ పాణిగ్రాహి రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణకు వినతి పత్రం ఇచ్చారు. అమరావతిలోని దేవదాయ, ధర్మాదాయశాఖ కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్ ఆధ్వర్యంలో కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. జగన్నాథుని రథం శిథిలం కావటంతో గత మూడేళ్లుగా రథ యాత్రను నిర్వహించుకోలేక పోతున్నాయని వివరించారు. రథం నిర్మాణానికి అవసరయ్యే నిధులను విడుదల చేస్తామని దేవదాయశాఖ కమిషనర్ హామీ ఇచ్చారు. ఆలయ అర్చకులు వినోద్ కుమార్ పత్రి, గ్రామ పెద్దలు నర్సింగ పాణిగ్రాహి, భవాని పాణిగ్రాహి తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న శ్రీకాంత్, శివాజీ పాణిగ్రాహి, తదితరులు

కుక్కల దాడిలో ఆవుదూడకు గాయాలు


గాయపడిన ఆవుదూడ

ఎల్.ఎన్.పేట: కుక్కల గుంపు దాడి చేయడంతో మండల కేంద్రానికి చెందిన అరసవిల్లి వీరాస్వామికి చెందిన ఆవుదూడకు గాయాలయ్యాయి. మండల కేంద్రానికి సమీపంలో అలికాం–బత్తిలి ప్రధాన రహదారి పక్కన వీరాస్వామి నివాసం ఉంటున్నారు. తన ఇంటి పక్కనే పశువులను శాలను ఏర్పాటు చేసుకున్నారు. బుధవారం తెల్లవారు జామున కుక్కల గుంపు ఆవుదూడపై దాడి చేస్తున్నాయని వీరాస్వామి తెలిపారు. దూడకు గాయాలు కావటంతో స్థానిక పశువైద్యాధికారి జి.కవితను సంప్రదించారు. ఆమె వైద్య సేవలు అందజేశారు.

గురజాడకు ఘన నివాళి

పాతపట్నం: స్థానిక శాఖా గ్రంథాలయంలో సాహితీ వేదిక ఆధ్వర్యంలో గురజాడ అప్పారావు వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి రిటైర్డ్ ఎంపీడీఓ సలాన చిరంజీవి, రిటైర్డ్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తూలుగు తిరుపతిరావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు బందన శ్రీనివాసరావు మాట్లాడుతూ సాంఘిక దురాచారాలను, మూఢ నమ్మకాలను సమూలంగా రూపుమాపేందుకు కన్యాశుల్కం కావ్యం రచించారన్నారు. సాహితీ వేదిక సభ్యుడు రిటైర్డ్ ఎంఈఓ దాసునాయుడు, డిగ్రీ కళాశాల అచార్యులు చక్రపతి, గ్రంథాలయాధికారి కళ్ల రాజు, బి.వి.రమణ, ప్రిన్సిపాల్ లావణ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


గురజాడ చిత్రపటానికి పూలమాల వేస్తున్న రిటైర్డ్ ఎంపీడీఓ చిరంజీవి

అక్రమ నిర్మాణం కూల్చివేత


జేసీబీతో కూల్చుతున్న అక్రమ నిర్మాణం

పొందూరు: మండల కేంద్రంలోని సర్వే నంబర్ 196లోని ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అక్రమంగా చేపట్టిన ప్రహరీ నిర్మాణాన్ని గురువారం రెవెన్యూ, పంచాయతీ, పోలీసు అధికారులు సంయుక్తంగా కూల్చివేశారు. అక్రమ నిర్మాణంపై కలెక్టర్‌కు ఫిర్యాదు అందిందని, ఆయన ఆదేశాల మేరకు కూల్చివేశామని తహసీల్దార్ వైవీ ప్రసాద్ తెలిపారు. మరో నిర్మాణాన్ని నిలుపుదల చేశామన్నారు. సీఐ పైడయ్య, ఎస్ఐ లక్ష్మణరావు, పంచాయతీ కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి

మెళియాపుట్టి: మండలంలోని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని పాతపట్నం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జెడ్పీ సీఈఓ రావాడ వెంకట్రామన్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు 18 ఏళ్లు నిండిన యువతను గుర్తించి ఓటు హక్కు కల్పించేలా చూడాలన్నారు. తహసీల్దార్ సరోజిని, ఎంపీడీఓ చంద్రకుమారి పాల్గొన్నారు.



మెళియాపుట్టి: మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ వెంకట్రామన్

ఓటు నమోదుపై అవగాహన

సరుబుజ్జిలి: ఓటు హక్కు విలువను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని బూర్జ వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు అన్నారు. మండలంలోని ఓవిపేట గ్రామంలో ఓటు నమోదు, వినియోగంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ మెట్ట అమ్మాజమ్మ, డీఎల్ఓ ఉమాకుమారి పాల్గొన్నారు.

భూ పట్టాలు పేదలకు వరం

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి


కొత్తూరు: పానుటూరులో భూ పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

హిరమండలం: జగనన్న వ్యవసాయ భూ పట్టాల పంపిణీ పేదలకు వరమని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని పెద్దగూడ పంచాయతీ గేసరిగూడలో జగనన్న వ్యవసాయ భూ పట్టాలను మొత్తం 48 మందికి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి పని చేస్తున్నారన్నారు. దశాబ్దాలుగా ఏ ప్రభుత్వం చేయని విధంగా గిరిజనులకు సాగు పట్టాలు అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. తహసీల్దార్ బి.మురళీమోహన్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మీసాల వెంకటరామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, కొత్తూరు పీఏసీఎస్ అధ్యక్షుడు సూర్యనారాయణ, ఎంపీటీసీ సభ్యురాలు సవర శ్రీదేవి, పార్టీ నాయకుడు సాధుబాబు పాల్గొన్నారు.


హిరమండలం: గిరిజన లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

156 మందికి పట్టాల పంపిణీ

కొత్తూరు: ఎటువంటి భూములు లేకుండా ప్రభుత్వ భూమి సాగుచేస్తున్నవారికి ఆ భూమిపై హక్కు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని సోమరాజపురం, కేసరిగూడ గిరిజన గ్రామాల్లోని 156 మంది లబ్ధిదారులకు గురువారం పట్టాలు పంపిణీ చేశారు. తహసీల్దార్ చక్రవర్తి, పానుటూరు సర్పంచ్ ఎద్దు చామంతి, సీఐ ఆర్.వేణుగోపాలరావు, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యానారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎద్దు సంతోష్‌కుమార్, కొంచాడ, శిమ్మ మధుసూదనరావు, వెంకటరమణ, పార్టీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, కలమట రమేష్, సాధుబాబు, అశోక్ కుమార్, లోతుగెడ్డ తిరుపతిరావు, పంకజదాస్, రాదరాజు, వైకుంఠరావు, ఆర్ఐ గిరీష్ కుమార్, వీఆర్వో రాజగోపాలరావు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అప్రమత్తంగా ఉండాలి

నరసన్నపేట: క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు రోజురోజుకీ పెరుగుతున్నారని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని విశాఖ మహాత్మా గాంధీ క్యాన్సర్ ఆస్పత్రి వైద్యులు భార్గవ్, సౌజన్యలు అన్నారు. నరసన్నపేటలో గురువారం క్యాన్సర్‌పై అవగాహన, పరీక్షల శిబిరాన్ని స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 81 మందికి తనిఖీలు చేయగా 32 మందికి క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు. వారికి తనిఖీలు చేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఏ మాత్రం అనుమానం వచ్చినా వెంటనే తనిఖీలు చేయించుకోవాలన్నారు. ఒకటి, రెండు స్టేజీల్లో వ్యాధి నిర్ధారణ అయితే వంద శాతం తగ్గుతుందన్నారు. గతంతో పోల్చితే పరీక్షల్లో ఆధునిక పరికరాలు వచ్చాయని, వైద్యం కూడా బాగా మెరుగుపడిందన్నారు. లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సదాశివుని కృష్ణ, ప్రతినిధులు వారణాశి నాగరాజు, పి.రమేష్, రమణ సాహు, చీపురు కృష్ణ, పొన్నాన దాలినాయుడు, బోయిన బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



వైద్యులతో లయన్స్ క్లబ్ ప్రతినిధులు

చేపల పెంపకంతో అదనపు ఆదాయం

ఎల్.ఎన్.పేట: చేపల పెంపకంతో అదనపు ఆదాయం సమకూరుతుందని వైఎస్సార్‌సీపీ నాయకుడు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు అన్నారు. ప్రధాన మంత్రి మత్స్యకార సంపద యోజన పథకంలో భాగంగా పలు గ్రామాల్లోని చెరువుల్లో 40 శాతం రాయితీపై 32 వేల చేప పిల్లలను పెంపకందారులకు గురువారం సరఫరా చేశారు. మండలంలోని ధనుకువాడ పెద్దచెరువు, కోవిలాం పిన్నంనాయుడు చెరువు, పెద్దకోట సాగరం, రావిచెంద్రి పెద్దచెరువు, యంబరాం తామర చెరువు, గొట్టిపల్లి కనపలవాని చెరువుల్లో చేపపిల్లలను విడిచిపెట్టినట్లు మత్స్యశాఖ తనిఖీదారు (హిరమండలం) ముసలినాయుడు తెలిపారు. చేపల పెంపకంతో మత్స్యకారులకు అదనపు ఆదాయం వస్తుందన్నారు. మత్స్యశాఖ మండల అధికారి ఐ.దేవీశ్రావ్య, మాజీ ఎంపీపీ శిమ్మ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.


చేపపిల్లలను విడిచిపెడుతున్న రామారావు, తదితరులు

వివరాలు నమోదు చేయండి

సరుబుజ్జిలి: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహించనున్న ఆడుదాం–ఆంధ్రా క్రీడల పోటీలకు సంబంధించిన టీమ్‌ల వివరాలు వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలని ఎంపీడీఓ పీవీ మురళీమోహన్‌కుమార్ ఆదేశించారు. గురువారం మండలంలోని పాలవలస, రొట్టవలస గ్రామ సచివాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు ఆయుష్మాన్ భారత్ వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు.


పాలవలస సచివాలయంలో సిబ్బందికి సూచనలిస్తున్న ఎంపీడీఓ

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. గ్రామ సచివాలయాల పరిధిలో వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, ప్రస్తుత ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల మధ్య తేడాను వివరించారు. అర్హులందరికీ న్యాయం జరగాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్నే గెలిపించాలన్నారు. సచివాలయాల వద్ద అభివృద్ధి, సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. గ్రామ కూడళ్లలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


పాతపట్నం: ఆర్.ఎల్.పురంలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి


సరుబుజ్జిలి: విజయరాంపురంలో అభివృద్ధి పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


పొందూరు: గోకర్నపల్లిలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు


హిరమండలం: గేసరిగూడలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి


నరసన్నపేట: కంబకాయిలో అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


సారవకోట: కేశవలసలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


పోలాకి: డీఎల్‌పురంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు


మెళియాపుట్టి: గొప్పిలిలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రీ సర్వే వేగవంతం చేయాలి

పాతపట్నం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర భూ రీసర్వేను డిసెంబర్ మొదటి వారం నాటికి పూర్తిచేయాలని టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమల్ అన్నారు. మండలంలోని బూరగాం గ్రామంలో రీ సర్వేపై గురువారం నిర్వహించిన గ్రామ సభలో సబ్ కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. గ్రామస్తులు రీ సర్వేకు పూర్తిగా సహకరించాలన్నారు. రైతులు తమ పేర్లు నూతన రికార్డుల్లో నమోదు చేసుకోవాలన్నారు. రెవెన్యూ పరిధిలోని ఉన్న రైతులు తమ పేర్లు, భూముల వివరాలు సరి చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవిచంద్ర, డీటీ ప్రసాదరావు, సర్పంచ్ బిజిలి పుల్లాయ్, ప్రహల్లాద పుల్లాయ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమల్

క్రీడలతో అంతర్జాతీయ గుర్తింపు

సారవకోట: క్రీడలతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందవచ్చని ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు అన్నారు. మండల పరిషత్ ఆవరణలో ఆడుదాం ఆంధ్రాకు మంజూరైన క్రీడా కిట్లను గురువారం పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వంచనుందని, యువత ఆన్‌లైన్లో వివరాలు నమోదు చేసుకుని క్రీడల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎంపీడీఓ రాంబాబు, ఈఓపీఆర్డీ రేణుక, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసరావు, సింహాచలం, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆంజనేయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


క్రీడా కిట్లు అందజేస్తున్న ఎంపీపీ

అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

కొత్తూరు: వ్యాన్‌పై అక్రమంగా తరలిస్తున్న ఐదు పశువులను స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద గురువారం స్థానిక ఎస్ఐ ఎం.ఎ.అహమ్మద్ తన సిబ్బందితో పట్టుకున్నారు. వాహన తనిఖీల్లో భాగంగా పశువులను పట్టుకుని మందస గోశాలకు తరలించామన్నారు. పశువులు తరలించిన వ్యాన్ డ్రైవర్‌తోపాటు పశువులు తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చెప్పారు. వ్యాన్‌ను సీజ్ చేశామన్నారు.